ప్రజా విశ్వంభర
V3 NEWS

# యదార్థ గాధ ఆధారంగా తెరకెక్కిన హ్రీం..



తెలుగు భీజాక్షరాల్లో 'హ్రీం' అనే అక్షరానికి ఎంతో ఉన్నతమైన విలువలతో కూడిన అర్థం ఉంది. 'హ్రీం' అనే ఒక్క భీజాక్షరంలో 'హ', 'ర', 'ఈ', 'మ' అనే అక్షరాలున్నాయి. హ అంటే ధర్మం, ర అంటే అర్థం, ఈ అంటే కామం, మ అంటే మోక్షం..'హ్రీం' అంటే దర్మార్థ కామ మోక్షాలు కలగలిసిన భీజాక్షరం. ఇప్పటివరకు ఎక్కడా చెప్పని ఒక యదార్థ గాధను ఆధారంగా తీసుకుని ఈ చిత్రానిన తెరకెక్కించారు. శివమ్‌మీడియా పతాకంపై 'హ్రీం' అనే భీజాక్షరంతో తయారైన ఈ సినిమాలో నూతన నటీనటులు పవన్ తాత, డాక్టర్ చమిందా వర్మ జంటగా నటించారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం వరంగల్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుంది. 'హ్రీం' చిత్రానికి రాజేష్‌రావూరి దర్శకుడు. సుజాత మల్లాల సమర్పిస్తున్న ఈ చిత్రానికి శివమల్లాల నిర్మాత. వరంగల్ దగ్గరలోని పెద్ద పెండ్యాల గ్రామంలో తొలి షెడ్యూల్, హైదరాబాద్ హెచ్‌యంటీ కాలనీలోని ఫారెస్ట్ లొకేషన్స్‌లో సెకండ్ షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది చిత్రం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణానంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. కీలక పాత్రల్లో ప్రముఖ నటులు తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, బెనర్జీ, భద్రం, అనింగి రాజశేఖర్ (శుబోదయం సుబ్బారావు), త్రిపురనేని శ్రీవాణి, పూజారెడ్డి, వనితా రెడ్డి తదితరులు నటించారు.

# హిందీలోకి లక్ష్మీ రాయ్ 'జనతా బార్'

రాయ్ లక్ష్మీ ప్రధాన పాత్రలో వచ్చిన 'జనతా బార్'కి రమణ మొగిలి దర్శక, నిర్మాతగా వ్యవహరించారు. ఇక ఈ సినిమా గత ఏడాది చివర్లో ఆడియెన్స్ ముందుకు వచ్చింది. తెలుగు, తమిళంలో మంచి రెస్పాన్స్ అందుకున్న ఈ మూవీ ఇప్పుడు కన్నడ ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది. ఇక త్వరలోనే ఈ మూవీని కేరళ, హిందీ ఆడియెన్స్‌ను అలరించేందుకు సిద్దం అవుతోంది. అన్ని భాషల్లో థియేట్రికల్ రన్‌ను పూర్తి చేసుకున్న తరువాత ఓటీటీ ప్రేక్షకుల ముందుకు చిత్రం రానుంది. స్పోర్ట్స్, రివేంజ్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో అమీక్షా పవర్, అమన్ ప్రీత్ సింగ్, దీక్షా పంత్, శక్తి కపూర్, అనూప్ సోనీ, ప్రదీప్ రావత్, సురేష్, భూపాల్, విజయ్ భాస్కర్, గోవర్ధన్, "మిర్చి" మాధవి, రమ్య తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇక క్రీడల్లో మహిళలపై జరిగే వేధింపులు, ఎదురయ్యే చేదు అనుభవాల చుట్టూ ఈ కథను అల్లారు. తన సోదరికి జరిగిన అన్యాయాన్ని బయట పెట్టి, ప్రతీకారం తీర్చుకునే రివేంజ్ డ్రామాగా ఈ 'జనతా బార్' మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. అశోక్ రాజా, సుచిత్ర చంద్రబోష్, అజయ్ సాయి ఈ సినిమాలోని పాటలకు కొరియోగ్రఫీ చేశారు. డ్రాగన్ ప్రకాష్ ఈ మూవీలోని ఫైట్స్ కంపోజ్ చేశారు.



# 'ఆకాశంలో ఒక తార' నుంచి శృతి హాసన్ ఫస్ట్ లుక్ రిలీజ్




వరుస బ్లాక్‌బస్టర్‌లు, పాన్-ఇండియా స్టార్‌డమ్‌తో దూసుకుపోతున్న వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్, ఇప్పుడు మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ 'ఆకాశంలో ఒక తార'తో అలరించబోతున్నారు. విలక్షణ కథలతో ఆకట్టుకునే పవన్ సాదినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో, ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. దుల్కర్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లి కథానాయికగా నటిస్తోంది. ఇంతకు ముందు విడుదలైన ప్రోమోలు సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా చిత్ర బృందం ఒక సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ మధ్య కాలంలో చాలా సెలక్టివ్ గా సినిమాలు చేస్తున్న శృతి హాసన్, ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర చేస్తున్నారు. ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, టీం ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఆమె కళ్ళకు అద్దాలు పెట్టుకుని ఇంటెన్స్ లుక్ లో కనిపించడం ఆకట్టుకుంది. పెదవుల పై ఉన్న సిగరెట్, దాని నుంచి ఎగసే పొగ ఆమె పాత్రకు రఫ్, గ్రిట్టీ టచ్‌ను జోడిస్తోంది. కథలో శ్రుతి హాసన్ పాత్ర కీలక మలుపుగా నిలవనుంది. ఆమె ప్రజెన్స్ పవర్ ఫుల్ గా ఉండబోతోంది. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో ఉండబోతుంది. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫీని, శ్వేతా సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ చివరి దశలో ఉన్న 'ఆకాశంలో ఒక తార' చిత్రం 2026 వేసవిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.



# ఎమోషనల్ లవ్‌స్టోరీ 'శ్రీచిదంబరం గారు'



చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం నుంచి ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన గురించి తెలిసిందే. కాగా ఈ చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి గారు ఆలపించిన 'వెళ్లే దారిలో' అనే ఓ పాట బ్యూటిఫుల్ పాటను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు, ప్రస్తుతం మెగా పవర్‌స్టార్‌తో పెద్ది అనే పాన్ ఇండియా చిత్రాన్ని డెరెక్ట్ చేస్తున్న బుచ్చిబాబు సానా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఫిబ్రవరి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ట్రైలర్‌ను గమనిస్తే.. శ్రీచిదంబరంగారు ఓ ఫీల్‌గుడ్ ఎమోషనల్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ఈ కథలో కమర్షియల్ మేసేజ్‌తో పాటు ఓ బ్యూటిఫుల్ మేసేజ్ కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రతి సన్నివేశం ఎంతో నేచురాల్‌గా ఉంది. తప్పకుండా ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు చక్కని అనుభూతిని పంచేవిధంగా ఉంది. నిర్మాత మాట్లాడుతూ '' అంతా కొత్తవాళ్లతో తీసిన బ్యూటిఫుల్ సినిమా ఇది. చాలా మెచ్యూర్డ్ అండ్ ఇన్‌స్పిరేషన్ స్టోరీతో రాబోతున్న సినిమా ఇది. నేటి సమాజానికి ఎంతో అవసరమైన కథ ఇది. చాలా మంది యువత చిన్న చిన్న ప్రాబ్లమ్స్‌కే సూసైడ్ వరకు వెళ్లిపోతున్నారు. అలాంటి వారందరికి ఎంతో ఇన్‌స్పయిర్ అయ్యే కథ ఇది. మీలో లోపం మీకు బలం అవ్వాలి అనే చెప్పే కథ ఇది. తప్పకుండా ఈ సినిమా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.

# హే భగవాన్.. అంటున్న సుహాస్



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరానున్నారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. వైవిధ్యమైన చిత్రాల కథానాయకుడు సుహాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో 'లిటిల్‌హార్ట్స్' ఫేమ్ శివానీ నగరం నాయిక. సీనియర్ నటుడు నరేష్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో యాంకర్ స్రవంతి చొక్కారపు ఓ ప్రముఖ పాత్రలో కనిపించనుంది. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా బుధవారం ఈచిత్రం టీజర్‌ను విడుదల చేయడంతో పాటు ఫిబ్రవరి 20న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా జరిగిన ఈ చిత్ర వేడుకలో చిత్ర నిర్మాత బి.నరేంద్ర రెడ్డి. దర్శకుడు గోపీ అచ్చర, ప్రొడక్షన్ డిజైనర్ రామ్‌కుమార్, ఎడిటర్ విప్లవ్, డీవోపీ మహిరెడ్డి, వంశీ నందిపాటి, స్రవంతి చొక్కారపు, హీరో అఖిల్‌రాజ్, హీరోయిన్ తేజస్వీరావు, హీరో సుహాస్, హీరోయిన్ శివానీ నగరం, దర్శకుడు సాయి మార్తండ్, నటుడు సుదర్శన్, నిర్మాత రమణా రెడ్డిలు పాల్గొన్నారు.

# 27 ఏళ్ల తర్వాత సూపర్ జోడీ రిపీట్ !



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ఇండస్ట్రీలో హీరోగా కొనసాగుతూ ఎంతో పేరు ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నారు. నాగార్జున తన కెరీర్ లో ఇప్పటివరకు 99 సినిమాలలో హీరోగా నటించిన ప్రేక్షకుల ముందుకు వచ్చారు. త్వరలోనే ఈయన100 వ సినిమా పనులు ప్రారంభం కాబోతున్నాయి. నాగార్జున సినీ కెరియర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన ఈ సినిమాకు తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకుడుగా మారబోతున్నారని, లాటరీ కింగ్ అనే టైటిల్ ఫిక్స్ చేయబోతున్నట్టు గత కొద్దిరోజులుగా ఎన్నో రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి.

నిన్నే పెళ్ళాడుతా వంటి సూపర్ క్లాసిక్ జోడి సందడి చేయబోతున్నారనే విషయం అభిమానులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇక ఈ సినిమా నాగార్జున సినీ కెరియర్ లోనే ఎంతో కీలకంగా ఉన్న నేపథ్యంలో ఈ సినిమా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నాగార్జున ఎన్నో జాగ్రత్తలను తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. నాగార్జున, టబు మధ్య మంచి స్నేహబంధం ఉందన్న సంగతి తెలిసిందే. 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడ మా ఆవిడే' వంటి సినిమాలతో ఈ జోడీ వెండితెరపై మ్యాజిక్ చేసింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత మళ్ళీ వీరు కలిసి నటించబోతున్నారన్న వార్త వినగానే అక్కినేని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. తాజా సమాచారం ప్రకారం, నాగ్ 100వ సినిమా గురించి తెలుసుకున్న టబు.. ఆ ల్యాండ్‌మార్క్ మూవీలో తనకోసం ఒక పాత్ర ఉండాలని కోరారట. దీంతో దర్శకుడు కార్తీక్ ఆమె కోసం ఒక పవర్‌ఫుల్ అండ్ కీ రోల్‌ను డిజైన్ చేసినట్లు తెలుస్తోంది.

ఈ విషయమై నాగ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. టబు నాకు ఎన్నో ఏళ్లుగా తెలుసు, ఆమె ఇండస్ట్రీలోకి వచ్చినప్పటి నుంచి తెలుసు నేను నా 100 వ ఫిలిం చేస్తున్నాను అనగానే అందులో టబు కూడా భాగం కావాలని కోరుకుంది అంటూ చెప్పడం చూసి టబు ఖచ్చితంగా నాగార్జున తో కలిసి 100 వ మూవీలో కనిపిస్తుంది అని అక్కినేని అభిమానులు ఫిక్స్ అవుతున్నారు. ప్రేక్షకుల టేస్ట్ ఎప్పటికప్పుడు మారిపోతుంది, వారి ఆలోచనలకు అనుగుణంగా వారికి ప్రత్యేకమైన సినిమా అందిస్తున్నామని తెలియాలి, వాస్తవికతకు దగ్గరగా ఉండాలని, దానినే ఇష్టపడుతున్నారు. అందుకే ఈ చిత్రంలోని యాక్షన్ సీక్వెన్స్ లో విఎఫెక్స్ అవి లేకుండా అన్ని ఒరిజినల్ గా ప్లాన్ చేస్తున్నాము, కథకు తగ్గట్టుగా వాస్తవికతకు దగ్గరగా, సహజ సిద్ధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టుగా నాగార్జున పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు.

ఈ సినిమాలో కేవలం టబు మాత్రమే కాదు, నాగచైతన్య.. అఖిల్ కూడా కీలక పాత్రల్లో లేదా గెస్ట్ రోల్స్‌లో కనిపించబోతున్నారని సమాచారం. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 మే నెలలో సమ్మర్ కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# #AA23 అల్లు అర్జున్ సరికొత్త రికార్డ్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ (Lokesh Kanagaraj) కలిసి చేస్తున్న సినిమా ఇప్పటికే సంచలనం సృష్టిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను తాత్కాలికంగా #AA23 అనే పేరుతో ప్రకటించారు. సినిమా షూటింగ్ ఇంకా మొదలు కాకముందే ఈ ప్రకటన వీడియో సినీ అభిమానులను బాగా ఆకట్టుకుంది. గ్లింప్స్‌లో చూపించిన విజువల్స్ చాలా స్టైలిష్‌గా ఉండటంతో పాటు, అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సోషల్ మీడియాలో ట్రెండ్‌గా మారింది. ముఖ్యంగా ఆ మ్యూజిక్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో భారీ సంఖ్యలో రీల్స్ తయారవుతున్నాయి. ఇప్పటికే #AA23 మూవీ అనౌన్స్‌మెంట్ థీమ్‌పై 3.55 లక్షలకుపైగా రీల్స్ వచ్చాయి. దీంతో సినిమా షూటింగ్ మొదలుకాకముందే ఒక కొత్త రికార్డ్‌ను ఈ మూవీ తన పేరుతో నమోదు చేసుకుంది. సినిమా ప్రకటన మ్యూజిక్‌కు ఇంత పెద్ద రెస్పాన్స్ రావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం సోషల్ మీడియా కాలంలో సినిమా ప్రారంభం నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం చాలా ముఖ్యం. ఆ విషయంలో #AA23 పూర్తిగా సక్సెస్ అయింది. ఈ సినిమా దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలల ప్రాజెక్ట్‌గా చెబుతున్న 'ఇరుంబుకై మాయావి' కథ ఆధారంగా తెరకెక్కనుందనే ప్రచారం కూడా ఉంది. ఈ భారీ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అల్లు అర్జున్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. షూటింగ్ మొదలయ్యేలోపే ఇంత క్రేజ్ రావడం ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అవుతుందో చెప్పకనే చెబుతోంది.

## రిపోర్టర్లు కావలెను

V3 NEWS
ప్రజా "విశ్వంభర"
తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. RNI No : TGTEL/25/A1676, Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com